# పాత్రికేయ విలువలకు నిలువెత్తు ప్రతీక టీ.కే. లక్ష్మణ రావు

**- టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి**




ఖమ్మం :- (సందేశం టైమ్స్)
జర్నలిస్టుల గౌరవం, హక్కులు, సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన సీనియర్ పాత్రికేయుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు టీ.కే. లక్ష్మణ రావు సంస్మరణ సభను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ -- హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సభ ప్రారంభంలో లక్ష్మణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి, కార్యదర్శి నానబాల రామకృష్ణ లు మాట్లాడుతూ, లక్ష్మణ రావు మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన పోరాట పటిమ టిడబ్ల్యూజేఎఫ్‌కు ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఉదయం, వార్త, సాక్ష వంటి ప్రధాన పత్రికల్లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడిగా లక్ష్మణ రావు చిన్న--పెద్ద తేడా లేకుండా అందరితో స్నేహంగా మెలిగేవారని వక్తలు గుర్తు చేశారు. తెలుగు భాషపై అపారమైన పట్టు, వృత్తిలో ఎంత ఒత్తిడి ఉన్నా చిరునవ్వుతో వ్యవహరించే వ్యక్తిత్వం ఆయన ప్రత్యేకతలని కొనియాడారు. జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపనలో ఆయన పోషించిన పాత్ర రాబోయే తరం జర్నలిస్టులకు ఆదర్శమని తెలిపారు. ఈ సంతాపసభలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు గంటెల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కొదుమూరి భద్రయ్య, నగర కార్యవర్గ సభ్యుడు చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొని టీ.కే. లక్ష్మణ రావుకు ఘనంగా నివాళులర్పించారు.

# జాతీయ వేదికపై బాదల్గాం గ్రామపంచాయత్ మహిళా స్నేహపూర్వక మోడల్‌గా గుర్తింపు

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 10జనవరి
మహిళల అభివృద్ధి, సాధికారత లక్ష్యంగా దేశవ్యాప్తంగా అమలు అవుతున్న మహిళా స్నేహపూర్వక మోడల్ గ్రామపంచాయత్ భావనకు మరింత బలం చేకూర్చే దిశగా మహారాష్ట్ర రాష్ట్రం పూణే నగరంలో జాతీయ స్థాయి వర్క్‌షాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌లో వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన గ్రామపంచాయతీల ప్రతినిధులు,సర్పంచ్‌లు, అధికారులు పాల్గొని తమ అనుభవాలు, విజయ కథలను పరస్పరం పంచుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయ వర్క్‌షాప్‌లో మన ప్రాంతానికి చెందిన బాదల్గాం గ్రామపంచాయతీ సర్పంచ్ మమత నర్సింహులు పాల్గొనడం విశేషంగా నిలిచింది. మహిళల సంక్షేమం, భద్రత,ఆరోగ్యం,విద్య,ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై బాదల్గాం గ్రామపంచాయతీ అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను ఈ సందర్భంగా సర్పంచ్ మమత నర్సింహులు వివరించారు. గ్రామ స్థాయిలో మహిళల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందడం గ్రామానికి గర్వకారణంగా మారింది. ఈ వర్క్‌షాప్‌లో మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీగా ఎలా రూపుదిద్దుకోవాలి, మహిళలకు అనుకూలమైన మౌలిక



వసతులు,స్వయం సహాయక సంఘాల బలోపేతం,బాలికల విద్యా ప్రోత్సాహం, మహిళలపై హింస నివారణ చర్యలు వంటి అంశాలపై నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే ఇతర రాష్ట్రాల గ్రామపంచాయతీల అనుభవాలను తెలుసుకునే అవకాశం లభించడం ద్వారా బాదల్గాం గ్రామంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రేరణ లభించిందని సర్పంచ్ మమత నర్సింహులు తెలిపారు. ఈ జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొనడం ద్వారా బాదల్గాం గ్రామపంచాయతీ కు ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు, మహిళా సాధికారత దిశగా గ్రామం ముందడుగు వేస్తోందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మహిళలకు మరింత సురక్షతమైన, సమాన అవకాశాలు కలిగిన గ్రామంగా బాదల్గాం అభివృద్ధి చెందేందుకు ఈ వర్క్‌షాప్ దోహదపడుతుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు అవకాశం ఇవ్వాలి

**- మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు జెల్ల భాగయ్యకే ఉండాలి కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి**

సందేశం టైమ్స :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి10 జనవరి
అందోల్--జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్



సీనియర్ నాయకులు కోరుతున్నారు. ముఖ్యంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం ముందు వరుసలో నిలబడి పనిచేసిన నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా 6వ వార్డ్ కౌన్సిలర్ జెల్ల భాగయ్య మాట్లాడుతూ, మంత్రి దామోదర్ రాజనర్సింహ విజయం కోసం తాను అహర్నిశలు కృషి చేశానని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో తాను కూడా బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. మంత్రి గెలుపు కోసం చేసిన తన సేవలను గుర్తించి, ఆయన ఆశీస్సులు తనకే ఉంటాయనే నమ్మకం ఉందని జెల్ల భాగయ్య ధీమా వ్యక్తం చేశారు. కష్టపడ్డ కార్యకర్తకు టికెట్ ఇవ్వాలని మంత్రి దామోదర్ రాజనర్సింహను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసిన వారికే అవకాశాలు కల్పిస్తే కాంగ్రెస్ మరింత బలపడుతుందని ఈ సందర్భంగా నేతలు అభిప్రాయపడ్డారు.

## కోదాడలో పద్మశాలి సేవా సంఘం నూతన సంవత్సర కాలెండర్ ఆవిష్కరణ ఐక్యతతో సమస్యల పరిష్కారానికి పిలుపు

( సందేశం టైమ్స్
కోదాడ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గొర్రె రాజేష్ ఆధ్వర్యంలో పద్మశాలి సేవా సంఘం నూతన సంవత్సర కాలెండర్‌ను కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి నలమాద ఉత్తమ్ పద్మావతి గారు ఈరోజు ఘనంగా ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పద్మశాలీయులందరూ ఐకమత్యంగా ఉండి తమ సమస్యలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగిశెట్టి గోపాల్, తెలంగాణ రాష్ట్ర అఖిల భారత నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు చిన్నం వీరమల్లు, నియోజకవర్గ పద్మశాలి అధ్యక్షుడు కొంగర నరసింహారావు, సూర్యాపేట జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు నక్క చంద్రం, కోదాడ పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పెండిప్రోలు శ్రీనివాస్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు పెంటి రామారావు, కోశాధికారి చిట్టిప్రోలు గిరిప్రసాద్, ఉపాధ్యక్షులు పంతంగి నరేష్, దేవరశెట్టి సైదులు, నక్కా గోపి, బుద్ధారపు శేషగిరిరావు, కోదాడ మహిళ కమిటీ అధ్యక్షురాలు కొంగరి మాధవి, ప్రధాన కార్యదర్శి చిట్టిప్రోలు దుర్గ భవాని, కోశాధికారి రుద్ర నాగాలక్ష్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే పద్మశాలి కుల బంధువులు సురేష్, సంపత్ కుమార్ తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 15వ వార్డు నుంచే నా పోటీ -- కాంగ్రెస్ టికెట్‌పై ఆశాభావం వ్యక్తం చేసిన జిషాన్

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 10జనవరి సంగారెడ్డి జిల్లా
ఆందోల్--జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు నుంచి తాను ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎన్ఎస్‌యూఐ విభాగం నేత జిషాన్ ప్రకటించారు. రాష్ట్ర మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ప్రియ శిష్యుడిగా క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ వెన్నంటే ఉంటూ అన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నానని తెలిపారు. జోగిపేట



పట్టణంలో ధర్నాలు, రాస్తారోకోలు, రాహుల్ జోడో యాత్ర వంటి పలు ఉద్యమాల్లో పార్టీ ఆదేశాల మేరకు పాల్గొన్నానన్నారు. 2019 మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధినాయకత్వం తనను 15వ వార్డు నుంచి పోటీ చేయమని కోరినా, చివరి నిమిషంలో ఇతరులకు టికెట్ ఇవ్వడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచానని గుర్తు చేశారు. గత కొన్నేళ్లుగా 15వ వార్డులో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నానని తెలిపారు. తన సేవలను గుర్తించి ఈసారి కాంగ్రెస్ పార్టీ బి--ఫామ్ ఇచ్చి అవకాశం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉంటాయని జిషాన్ పేర్కొన్నారు.

## గిరిజన కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధం:ఎమ్మెల్యే జారె

**- పూసుకుంట కట్కూరు గ్రామాల్లో హాలో శుభోదయం**

సందేశం టైమ్స్



ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,శనివారం ఉదయం దమ్మపేట మండలంలోని మారు మూల అటవీ గిరిజన ప్రాంతమైన పూసుకుంట,కట్కూరు,గ్రామాలలో కొండరెడ్డి గిరిజనులు నివసించే ప్రాంతాల్లో హలో శుభోదయం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను విని తెలుసుకున్నారు అలాగే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్



రెడ్డి,సారధ్యంలో రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షమ పథకాల వివరాలను ప్రజలకు వివరించి ప్రతి అర్హుడు వాటిని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు ఈ రెండు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు ప్రత్యేకంగా కొండరెడ్డి గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక పథకాలను ప్రజలకు వివరించారు గిరిజన కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధమని అందుకే పిల్లలను తప్పనిసరిగా చదివించా లన్నారు విద్యతోనే మంచి భవిష్యత్తు గౌరవప్రదమైన జీవితం సాధ్యమవుతుందని తెలిపారు అలాగే గ్రామస్తులు చైతన్య వంతులుగా మారి ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశంలో పాల్గొన్న.మాజీ ఎమ్మెల్యే తాటి



సందేశం టైమ్స్
హైదరాబాద్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మరియు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు,రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావు,మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అశ్వారా వుపేట మున్సిపాలిటీని కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పనిచేసి గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్,మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరావు,బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు,మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు ఘనంగా



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 10
జనవరి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అఖిల్,జిల్లా కమిటీ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్,మహబూబాబాద్ రూరల్ డిస్టిక్ ప్రెసిడెంట్ భూక్యా వినోద్ కుమార్, గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప,పాఠశాల రిటైర్మెంట్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండల స్థాయిలో ముగ్గుల పోటీలో పాల్గొని విజయవంతం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందం వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

